ట్రైనింగ్‌కు హైదరాబాద్ వెళ్లిన భర్త రాకకోసం ఎదురు చూస్తోంది శ్రీలేఖ. పిల్లలిద్దరూ కాలేజీలకు వెళ్లడంతో ఏం చేయాలో తోచడంలేదు ఆమెకు. ఎన్నో పనులున్నా భర్త వచ్చే సమయం అవుతుండడంతో పనిలోకి దిగాలనీ అనిపించలేదు. టీపాయ్ మీదున్న పుస్తకం తీసుకుని తిరగేయసాగింది. ఇంతలో ఆటో ఆగిన శబ్దమైతే బయటకు వెళ్లి చూసింది. ఆటో దిగుతున్న కృష్ణకు ఎదురువెళ్లి సూట్‌కేసు అందుకుంది.

ఇంట్లోకి అడుగు పెడుతూనే "పిల్లలెలా వున్నారు? అమ్మ ఆరోగ్యం ఎలా వుంది?" అని భార్యని అడిగాడు కృష్ణ.

"అందరూ బాగున్నారు. ఇంత ఆలస్యమయిందేం? ట్రైను లేటా?"

"అవును. నేనూ అనుకుంటూనే వున్నాను అభిసా
కలా నాకోసం ఎదురుచూస్తూ ఉంటావని."

"నేనూ అనుకుంటూనే వున్నాను ఆ ట్రైను మీ
మనసు వేగంతో పోటీ పడలేదని" అంటూ నవ్వి
'స్నానానికి నీళ్ళు సిద్ధంగా వున్నాయి. స్నానం చేసి
వచ్చారంటే ఇద్దరం టిఫిన్ తిందాం" అంది శ్రీలేఖ.

"అదేం నీవు తినేసి ఉండవచ్చుగా!"

"మీతో కలసి పంచుకునే ఏ అవకాశాన్ని నేను వద
ను."

"అయితే స్నానం కూడా చేయకుండా ఉండా
ంది నువ్వు" కొంటెగా చూస్తూ అన్నాడు.

"మన పెళ్లయి పదిహేడేళ్ళు అయింది. ఇకపై
లాంటివన్నీ కుదరవు."

"చిన్న కరెక్షన్. 'మన పెళ్లయి పదిహేడేళ్ళే
య్యాయి' అనుకోవాలి. అప్పుడే మనం బాగా
ంజాయ్ చేయగలం" అంటూ బాత్రూమ్‌లోకి
ళ్లిపోయాడు.

టిఫిన్ తిన్నాక కృష్ణ రెడీ అయి "శ్రీ! నేను అమ్మను
కసారి చూసి వస్తాను" అన్నాడు చెప్పులు వేసు
ంటూ.

"ఒక్క నిముషం కూర్చోండి. మీతో మాట్లాడాలి"
ంది శ్రీలేఖ.

"ఏమిటి?" అంటూ వచ్చి సోఫాపై కూర్చుని "శ్రీ!
మ్మ బాగానే వుందికదా" అన్నాడు ఆదుర్దాగా.

"అమ్మకు నాలుగురోజులుగా జ్వరంగా వుంది.
తీష్ నిన్న ఫోన్ చేసి చెబితే వెళ్లి చూసొచ్చాను.
్వరంతోపాటు ఆయాసం కూడా వుంది. మనింటికి
చ్చేయమని చెప్పాను. ఆవిడ 'ఫర్వాలేదు. తగ్గిపోతుందిలే' అని అన్నారు. మీరు చూచి జ్వరం తగ్గకుంటే మనింటికి పిలుచుకుని వచ్చేయండి. మన ఫ్యామిలీ డాక్టర్‌కు చూపిద్దాం" అంది.


కృష్ణ ముఖం ఆందోళనతో నిండిపోయింది. అది శ్రీలేఖ ఊహించినదే. కృష్ణ చాలా సెన్సిటివ్. తన వాళ్ళ గురించి ఎక్కువగా ఆలోచిస్తాడు. వాళ్ళకు చిన్న అనారోగ్యం వచ్చినా తట్టుకోలేడు.

"మీరు పది నిముషాలు ఆగితే నేనూ బయలుదేరి వస్తాను" అంది అతన్ని ఒంటరిగా పంపడం ఇష్టం లేక.

ఆమె బయలుదేరేవరకు ముళ్ళపైన కూర్చున్నట్టే ఫీలవసాగాడు కృష్ణ. ఇద్దరూ స్కూటర్ మీద అతని తల్లి ఇంటికి చేరారు.

మంచంపై పడుకుని ఉంది ఆవిడ. కృష్ణ తమ్ముడు ఆనంద్ ఇంట్లో లేడు. తలుపు దగ్గరగా వేసి వుండడంతో ఇంట్లోకి వెళ్లడానికి వాళ్ళకు ఇబ్బంది కలగలేదు.

తల్లిని చూసిన కృష్ణకు కంట్లో నీరు తిరిగింది.



# భాగ్యవంతుడు


**- సి.ఎన్.చంద్రశేఖర్**



## డైరెక్షన్ ఎందుకండీ బాబు!

డైరెక్షన్ చేసేవాళ్ళకి యాక్టింగ్ చేయాలని, యాక్టింగ్ చేయాలనుకునేవాళ్ళకి డైరెక్షన్ చేయాలనీ, కొరియోగ్రాఫర్‌కి పాటలు రాయాలని... ఇలా ఓ ఫీల్డ్‌లో నుండి ఓ ఫీల్డ్‌లోకి జంప్ చేస్తుంటారు చాలామంది. ఎల్.బి.శ్రీరామ్ రైటర్‌గా వుండి, కమెడియన్ అయ్యాడు. ఎస్వీ. కృష్ణారెడ్డి హీరో అవుదామని డైరెక్టరయ్యాడు. వి.వి.వినాయక్ విలన్ అవుదామని డైరెక్టరయ్యాడు. లాహిరి లాహిరి లాహిరిలో నటించిన ఆదిత్య ఓమ్‌కి డైరెక్టర్ అవ్వాలనిపించిందిట. వెయ్యికి పైగా టి.వి. ఎపిసోడ్స్‌లో నటించి, చివరికి హీరో అయిన ఆదిత్యాఓమ్ ఇప్పుడు ఓ సినిమాకి డైరెక్టరయి కూచున్నాడు. అదీ ఎలాంటి సినిమా అనుకున్నారు– మాటలు లేని సినిమా. అప్పట్లో కమలహాసన్ నటించిన పుష్పక విమానం లాంటిదన్నమాట. అయినా హీరోగా చేసుకోక, ఇలా డైరెక్షన్‌లో వేలుపెట్టడమెందుకు? మాటలు లేని సినిమాకే కదా! డైరెక్షన్ చెయ్యలేనా అనుకుని వుండొచ్చు. ఎనీవే ఆదిత్యాఓమ్! ఆల్ ద బెస్ట్!

– శశి




"అమ్మా" అంటూ మంచంపై ఆమె ప్రక్కనే కూర్చుని ఆమె చేతిని అందుకున్నాడు.

"రా నాయనా! ప్రయాణం బాగా జరిగిందా? నీవు రాకుండానే పోతానేమోనని భయపడ్డాను" అంది ఆయాసపడుతూ.

"ఛ. ఏం మాటలమ్మా అవి. నేను వచ్చేశానుగా. ఇంకేం భయంలేదు. ఆనంద్ ఏడి?"

"వీధి చివరి షాపుకు వెళ్లాడు. ఈపాటికి వస్తూ ఉంటాడు."

ఇంతలో ఆనంద్ వచ్చాడు.

"ఎంతసేపయింది మీరు వచ్చి?"

"ఇప్పుడే వచ్చాంలే ఆనంద్. ఒకసారి ఇలారా" అంటూ కృష్ణ తమ్ముడిని ప్రక్క గదిలోకి పిలుచుకుని వెళ్లి తల్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగాడు.

"మామూలు జ్వరమే వచ్చిందన్నయ్యా. ఈ వీధిలోనే మంచి డాక్టర్ ఉన్నారు. గవర్నమెంటు డాక్టర్. ఈమధ్యే బదిలీపై మన ఊరికి వచ్చారు. ఆయన శ్రద్ధగా చూచి మందులిస్తున్నారు. ఎందుకో జ్వరం, ఆయాసం తగ్గడంలేదు. ఏదైనా పెద్ద హాస్పిటల్‌కు షిఫ్ట్ చేద్దామంటే ఆయన అంత అవసరం లేదు అంటున్నారు. ఎటూ నీవు ఈ రోజు వస్తున్నావని తెలుసు కనుక నీతో మాట్లాడి డిసైడ్ చేద్దామని అనుకుంటున్నాను."

కొద్దిసేపు ఆలోచించి "ఆనంద్! ముందు అమ్మను మా ఇంటికి తీసుకెళతాను. డాక్టర్ రామకృష్ణ మన ఫ్యామిలీ డాక్టర్. ఎంతో అనుభవమున్నవాడు. ఆయనకు అమ్మను చూపిద్దాం. ఆయన ఏమంటారో విని తరువాత ఆలోచిద్దాం" అన్నాడు కృష్ణ.

"అలాగే. నాకేం అభ్యంతరంలేదు" అన్నాడు ఆనంద్.

ఆటోలో కృష్ణ తల్లి కామాక్షమ్మతోపాటు శ్రీలేఖ కూర్చుని ఆవిడని జాగ్రత్తగా ఇంటికి పిలుచుకుని వచ్చింది.

కృష్ణ ఫోన్ చేయగానే డాక్టర్ రామకృష్ణ కృష్ణ ఇంటికి వచ్చి కామాక్షమ్మను పరీక్షించాడు.

"మరేం భయంలేదు. జ్వరం తీవ్రంగా వచ్చింది. ఆ డాక్టర్ మంచి మందులే ఇచ్చారు. అయితే అవి సరిపోలేదు. నేను డోసేజ్ పెంచి ఇస్తున్నాను. లెటజ్ వెయిట్ అండ్ సీ ఫర్ టూ డేస్" అన్నాడు మందులు రాసిచ్చి.

"డోసేజ్ పెంచితే ప్రాబ్లం ఏం లేదుగా డాక్టర్" అనుమానంగా అడిగాడు కృష్ణ.

"ఉంటే నేను రాస్తానా. ఆవిడ బాడీ కాన్స్టిట్యూషన్ నాకు బాగా తెలుసు. మీరు కాస్త ధైర్యంగా ఉండాలి. ఆమెకూ ధైర్యం చెప్పాలి."

డాక్టర్‌ను పంపించి మెడికల్ షాపుకెళ్లి మందులు కొని వాటి ఖరీదు తెలుసుకుని ఆశ్చర్యపోయాడు. వెయ్యి రూపాయలయ్యాయి మందులకు. డబ్బులు చెల్లించి ఇంటివైపు నడిచాడు.

***

వారంరోజులు కృష్ణ శ్రీలేఖ కామాక్షమ్మను కంటికి రెప్పలా చూసుకుంటూ వేళకు మందులు ఇస్తూ సేవలు చేసారు. డాక్టర్ రామకృష్ణ రెండురోజులకు ఒకసారి ఇంటికి వచ్చి పరిస్థితి చూస్తూ శ్రద్ధగా ట్రీట్‌మెంట్ చేసాడు. పదిరోజుల తరువాత కామాక్షమ్మ లేచి కూర్చోగలిగింది.

ఆ రోజు పిల్లలతో సరదాగా మాట్లాడుతూ భోజనం చేసాడు కృష్ణ. అతని ఉత్సాహానికి కారణం తల్లి కోలుకోవడమేనని శ్రీలేఖకు అర్థమైంది. కృష్ణ ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటాడు. అతడు డీలాపడితే ఆమెకు ఏ పనీ చేయబుద్ధి కాదు. ఆ రోజు అతని ఉత్సాహం ఆమెలోనూ ఉత్సాహాన్ని నింపింది.

ఆ రోజు రాత్రి భర్తతో–

"మందులకు, డాక్టర్ ఫీజులకు ఎంత ఖర్చయిం దండీ" అని అడిగింది శ్రీలేఖ.

"ఎంతైతే ఏంలే? అమ్మకు నయమైంది. అ చాలు" అన్నాడు తృప్తిగా.

"నాకు కావలసింది కూడా అదే. అయినా ఎం యిందో చెప్పండి. మన డాక్టర్ అన్నీ ఖరీదై మందులే రాస్తారు. ఆయన ఫీజూ ఎక్కువే చెప్పండి ఎంతైంది? ఎక్కడ నుండి తెచ్చారు?"

"దాదాపు అయిదువేలయింది. వడ్డీకి తెచ్చాను."

ఏం మాట్లాడకుండా ఆలోచిస్తూ ఉండిపోయిం శ్రీలేఖ. వాళ్ళు ఈమధ్యే కొత్త ఇల్లు కట్టుకున్నార కృష్ణ పని చేసే బ్యాంకులోనే లోను తీసుకోవడంతో లోను రికవరీలవల్ల జీతం బాగా తగ్గిపోయింది కొడుకును మంచి కాలేజీలో చేర్పించడానికి వడ్డీ డబ్బులు అప్పు తీసుకున్నాడు కృష్ణ. నెల గడ డమే కష్టంగా వున్న పరిస్థితుల్లో ఈ అయిదువేలు ఓ భారమే వాళ్లకు.

"మీ అమ్మగారి దగ్గర డబ్బులేమైనా వునా యేమో అడగండి" వద్దనుకుంటూనే భర్తను అ గింది.

"ఛ..ఛ... బాగుండదు. అయినా కన్నతల్లి వైద్యం కూడా చేయించలేని పరిస్థితిలో మన లేముగా!"

"ఉన్నాము కాబట్టే వడ్డీకి తెచ్చారు డబ్బుల పోనీ ఆనంద్‌ని సగం ఇవ్వమని అడగండి."

"అవన్నీ అడిగి తీసుకునేవి కావు. వాళ్ళకై వాళ ఆలోచించి ఇవ్వాలి."

"మరి ఎలా తీరుస్తారు ఆ అప్పు."

"చూద్దాం. ఆయన ఉన్నాడుగా. ఆయనే చూసుకుంటాడు."

"ఆయనెవరు?"

గోడమీద వున్న షిర్డీ సాయిబాబా పటంవైపు చేయి చూపించాడు.

"ఆయన భక్తుడయ్యాక మీకు ధైర్యం బాగా పెరిగింది" అంది శ్రీలేఖ నవ్వుతూ.

***

కామాక్షమ్మ మనసంతా బాధగా వుంది. కొడుకు ఆర్థిక పరిస్థితి గురించి ఆమెకు తెలుసు. అది మెరుగవ్వాలంటే కనీసం అయిదేళ్ళు పడుతుంది. ఇటువంటి సమయంలో తను అనారోగ్యం పాలవ్వడం ఆమె మనసును బాధించింది.

కృష్ణ స్వంత ఇల్లు కట్టుకునేంతవరకూ తల్లితోనే కలసి ఉన్నాడు. కొత్త ఇల్లు అద్దెకు ఇవ్వడం ఇష్టం లేక ఆ ఇంట్లోకి మారాడు. తల్లినీ, తమ్ముడినీ తమతోపాటే వచ్చేయమని కోరినా భర్త కట్టించిన ఇంటిని వదలడానికి మనసు రాక చిన్నకొడుకుతో పాటు పాత ఇంట్లోనే ఉండిపోయింది కామాక్షమ్మ. ఆనంద్‌కు కూడా పెళ్లయ్యాక ఇద్దరి ఇళ్లల్లో తన శేష జీవితం గడుపుతానని కొడుకులతో చెప్పిందావిడ. కృష్ణ, శ్రీలేఖ గుడికి వెళ్లారు. బహుశ తన ఆరోగ్యం నయమైనందుకు భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పడానికో, మొక్కు తీర్చడానికో అయి వుంటుంది. తన ఆరోగ్యం గురించి బిడ్డ ఎంత ఆదుర్దా పడ్డాడు? ఎన్ని సేవలు చేసాడు? శ్రీలేఖ మాత్రం తక్కువ చేసిందా? సొంత కూతురికన్నా ఎక్కువగా చూసుకుంది. ఆ సహనం, ఎదుటి మనిషిని అర్థం చేసుకునే గుణం ఎవరికీ రాదు. ఇటువంటి కోడల్ని కలిగిన తను చాలా అదృష్టవంతురాలు.

'ఆ దంపతులకి ఎటువంటి బాధా లేకుండా చూడు స్వామీ' హాల్లో వున్న సాయిబాబా పటం వైపు చూస్తూ మనసులోనే వేడుకుంది కామాక్షమ్మ.

***

బ్యాంకులో కౌంటర్‌లో కూర్చుని పని చేస్తున్న కృష్ణతో బ్రాంచి మేనేజరు పిలుస్తున్నారని అటెండరు వచ్చి చెప్పాడు.

బ్రాంచి మేనేజరు కేబిన్‌లో ప్రవేశించి "గుడ్‌మార్నింగ్ సార్" అన్నాడు కృష్ణ వినయంగా.

"కూర్చోండి కృష్ణా! ఎలా వుంది మీ అమ్మగారికి?"

"బాగుంది సార్. షి ఈజ్ ఇంప్రూవింగ్."

కృష్ణ ప్రక్కనే వున్న సిస్టమ్స్ ఆఫీసరు కృష్ణతో-

"కృష్ణగారూ! సిస్టమ్స్ సస్పెన్స్ అక్కౌంటు బ్యాలెన్స్ కాకుండా గత ఆరునెలలుగా మనల్ని ఇబ్బంది పెడుతున్న విషయం మీకు తెలుసుకదా. ఆ అక్కౌంటు ఈ రోజు బేలెన్స్ అవుతుంది మీరు కన్ఫర్మ్ చేస్తే" అన్నాడు.

"నేను కన్ఫర్మ్ చేయడమేమిటి?" అన్నాడు కృష్ణ ఆశ్చర్యంగా.

"మే అయిదున మీ అక్కౌంటులో అయిదువేల రూపాయలు రెండుసార్లు డెబిట్ అయింది. అయితే విత్‌డ్రాయల్ మాత్రం ఒక అయిదువేలకే వుంది. ఆరోజు మీరు అయిదువేలు ఒకసారి విత్‌డ్రా చేసారా లేక రెండుసార్లు చేశారా కన్ఫర్మ్ చేస్తే మా పని సులభం అవుతుంది."

"నేను ఆరోజు ఓచర్లు చూసి చెబుతాను. నాకు గుర్తుండి ఒకేరోజు రెండు విత్‌డ్రాయల్స్ ఏనాడూ వెయ్యలేదు నేను" అన్నాడు కృష్ణ.

"ఆ రోజు ఓచర్లు ఇక్కడే ఉన్నాయి చూడండి" ఓచర్లు చూసి తను ఒక్కసారే విత్‌డ్రా చేసినట్లు చెప్పాడు కృష్ణ.

"అయితే ఆ అయిదువేలు ఆయన అక్కౌంటుకు క్రెడిట్ చేయండి" అని సిస్టమ్స్ ఆఫీసర్‌తో చెప్పి "అయినా అయిదువేలు మీ అక్కౌంటులో తక్కువైతే తెలుసుకోకపోవడం ఏమిటి?" అంటూ కృష్ణను ప్రశ్నించాడు బ్రాంచి మేనేజరు.

"అది నేను ఇల్లు కడుతున్న సమయం సార్. అన్నీ వేలల్లోనే ఖర్చులు ఉండేవి కనుక అయిదు వేలు తగ్గడం గమనించలేకపోయాను."

"పోనీలే. ఈ అయిదువేలూ దీపావళికి బోనస్‌లా వస్తుంది మీకు. ఎంజాయ్!"

"థాంక్యూ సార్!" అంటూ బయటకి వచ్చాడు.

***

ఆ రోజు రాత్రి భార్య చేతిలో అయిదువేలు పెట్టాడు కృష్ణ.

"ఎక్కడిది?" ఆశ్చర్యంగా అడిగింది శ్రీలేఖ.

"ఆయన ఇస్తారని చెప్పానా? ఇచ్చాడు."


ఆ తరువాత జరిగింది చెప్పి తల్లి వైద్యం కోసం చేసిన అప్పు ఆ డబ్బుతో తీరుస్తానని చెప్పాడు.

"మీ మంచితనం, తల్లిమీద ప్రేమ ఆ భగవంతుడ్ని కూడా మెప్పించాయండీ. అందుకే ఆయన ఈ విధంగా సహాయం చేసాడు. మీరెప్పుడూ ఇలాగే ఉండాలి."

"అప్పులు చేస్తూ ఉండమంటావా?" నవ్వుతూ అన్నాడు కృష్ణ.

"కాదు. భాగ్యవంతుడిలా. మంచితనం, మానవత్వం పుష్కలంగా ఉన్న మీకన్న భాగ్యవంతులెవరండీ" అంటూ అతని జుట్టును ప్రేమగా నిమిరి దగ్గరకు తీసుకుంది శ్రీలేఖ.

★



## గురుకులాలు

పూర్వపు రోజుల్లో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు వుండేవి. క్రమంగా అవి రెసిడెన్షియల్ స్కూల్స్‌గా రూపాంతరం చెందాయి. చండీఘర్‌కి ముప్పయి కిలోమీటర్ల దూరంలో రిటైర్ అయిన టీచర్లు అందరూ కలసి ఓ గురుకులానికి చెందిన స్కూల్ నడుపుతున్నారు. దీని పేరు 'బ్రహ్మర్షి' స్కూల్. ఇక్కడ వృత్తి విద్యావిధానం, భోజన విధానం, సంస్కృతీ, సాంప్రదాయాలు అన్నీ ఒక్క పైసా ఫీజు లేకుండా నేర్పిస్తారు. బాలకార్మికులందరూ శ్రద్ధ వుంటే ఇందులో చేరవచ్చు. ఉదయం లేచిన దగ్గర నుండి అంతా క్రమపద్ధతిలో జరుగుతుంది. యోగా, ధ్యానం, మెడిటేషన్ లాంటివి కూడా నేర్పిస్తారు. గురువులు కూడా శిష్యులతోనే కలసి భోజనం చేస్తారు. కానీ కేవలం ఈ గురుకులం రెండు వందల మందికి మాత్రమే పరిమితమై ఉందండోయ్.

- శశి

